# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్    ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్ని సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

| | | |
|---|---|---|
| సంపుటి : 08 | **నేపథ్యం:** | పౌర్ణమి |
| సంచిక : 4 | **మాయ నుండి ముక్తిని చేసి దర్శనమీయుముమయా** | 17 అక్టోబర్ 2024 |

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | మాయ ముంచుతున్న నన్ను, నిన్ను ఎలా శరణు పొందనిస్తుంది? అన్న ప్రశ్నకు శ్రీ సార్ వివరణ - అనుభవం<br>http://saimastersevatrust.org/Speeches/sir_Warning.mp3 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీ గురు అష్టకం (శ్రీ నృసింహ సరస్వతి అష్టకం, 2వ శ్లోకం)

మోహపాశ అంధకార జాతదూర భాస్కరం
ఆయతాక్ష పాహి శ్రీయవల్లభేశ నాయకం
సేవ్యభక్త బృందవరద భూయో భూయో నమామ్యహం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ||

- నరహరిశర్మ

**వివరణ :** మోహపాశమనే అజ్ఞానాంధకారాన్ని నశింపజేయగల జ్ఞానసూర్యుడవైన నీవు విశాల నేత్రములు కలవాడవు, భక్తులకు వరములిచ్చు లక్ష్మీపతివి అయిన ఓ నృసింహ సరస్వతీ ! నీకు నమస్కరిస్తున్నాను - నన్ను రక్షించు.

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 14 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 20 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 22 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రమతో సేవ - సేవతో కైవల్యం
వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

**నిన్ను వదలిన అంధకారము మా దరి చేరినది**
**అజ్ఞానులైన మమ్ముల చేరి మోహింప చేసినది ||**

**యోగ మాయను వదలించుటకై శక్తీ లేదయ్యా**
**మాయ నుండి ముక్తుల చేసి దర్శన మీయు మాయా ||**

ఓం

**"నిన్ను వదిలిన అందకారము మా దరి చేరినది"**


**"నే ననేక మగుదును గాక" అని "ఒక్కడే అయిన పరమాత్మ అనేక నామరూపాలు, సృష్టిగా ప్రకటమయ్యారు"** అని శ్రీ గురుచరిత్ర, "పాదోస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి!" భగవంతుని నాలుగు పాదములలో ఒక పాదము ఈ విశ్వముగా వ్యక్తమగుచున్నది అని "పురుష సూక్తం" లోని వాక్యము. సృష్టి, భగవంతుని నుండి వేరుగా లేదని, మనం, నేను, పరిస్థితులు, దేశము, కాలముగా వ్యక్తం అయ్యే ఈ సృష్టి ఒకే భగవత్ చైతన్యము అని ఈ పై వేదం వాక్యాలు తెలుపుతున్నాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**అయితే మన అనుభవం దానికి భిన్నము కదా ? ఈ వాక్యాలలో సత్యము మనకు ఎప్పుడు అనుభవము లో లేదు కదా ?** అంటే

మన ఇంద్రియ, మనో అనుభవము వల్ల సృష్టి - సర్వగతమైన భగవంతుని నుండి వేరుగా గోచరము అవుతుంది. అందువల్ల దానికాధారమైన సత్-చిత్-ఆనంద స్వరూపము యొక్క గుర్తు, ఎరుక మరుగున పడి, ఇంద్రియ అనుభవ జనితమైన నేను, నాది అను సంకల్ప - వికల్పములచే మన చైతన్యము పరిమితమైనది అని మష్టారు "ఏది నిజం", "మతం ఎందుకు" మొదలగు పుస్తకాలలో వివరిస్తారు. "మానవులు - ఒకరినుండి మరొకరు వేరు అనుకుంటారు, ఇదే పొరపాటు. నాలో నీవున్నావు - నీలో నేను ఉన్నాను అని భావన చేయి. అదే అనుభవము అవుతుంది" అని సాయిలీలామృత వాక్యము.


**అయితే మన ఇంద్రియ అనుభవాన్నే అంటి పెట్టుకొని, సత్యస్వరూపుడైన సద్గురుని పట్ల ఎరుక లేకుంటే "నిన్ను వదిలిన" పర్యవసానము ఏమిటి?** అంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

“నేను వేరు - వస్తువులు - వ్యక్తులు వేరు - భగవంతుడు వేరు అనే (అను) భావం వల్లనే ఒక్కొక్కరిపై ఒక్కొక్క భావం ఏర్పడి కొందరంటే ఏహ్యం - అయిష్టం, కొందరంటే ఇష్టం కలుగుతాయి. రాగద్వేషాలు - కోరికలు కలుగుతాయి” అని అందువల్లనే “ఈ అనుభవం ప్రకృతి సిద్ధమే అయినా దీనినే అజ్ఞానము అంటారు” అని శ్రీ మాష్టారు “ధ్యానయోగసర్వస్వం” లో చెబుతారు.

సర్వగతుడైన సద్గురుని ఎరుకలేక ఇంద్రియ-మనో అనుభవాన్నే అంటి పెట్టుకొని వ్యవహరించడం వల్ల “కోరిక/ఇష్టం నెరవేరినప్పుడు సంతోషము, లేకుంటే దుఖము కలిగి, ఎన్ని నెరవేరినా కొత్త పరిస్థితుల వల్ల కొత్త కోరికలు చిగురిస్తూ, ఉన్నదానితో అసంతృప్తి లేని దేనికోసమో తపనే జీవితంగా సాగుతుంది” అని మాష్టారు సాయి ప్రభోధామృతం లో చెబుతారు. అంటే **ఈ వేరు భావము యొక్క పర్యవసానమే దుఃఖము - “అంధకారము”** గా పేర్కొనబడింది.

**మన స్వస్వరూపమైన సద్గురువును, “నిన్ను”, మనలోను, అంతటా దర్శించుట, గుర్తించుట అనే ఎరుకను “వదులుట” వలననే పరిమితుడైన**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

**నేను-నాది అను అనుభవము - "అంధకారము మా దరి చేరినది" అని ఈ హారతి వాక్యము మనకు గుర్తు చేస్తున్నది.**

**"అజ్ఞానులైన మమ్ముల చేరి మోహింప చేసినది"**

సర్వగతుడైన దైవాన్ని (ఎరుకలో) మరచి పరిమితమైన నేను - నాది అన్న భావన, అనుభవమునే అంటిపెట్టుకొని ప్రవర్తించడం అజ్ఞానముగా పైన గుర్తించాము. అట్టి **అజ్ఞానం వల్ల మన అనుభవము - గుర్తింపు పరిమితం కాగానే నేను వేరు - సృష్టి వేరు అను భావమును ఆధారముగా చేసుకుని ఈ సృష్టి మనను మోహింపచేస్తోంది.**

వేరు భావం వల్ల కోరిక - అవసరము సహజముగా జనిస్తాయి. మన నుండి వేరుగా కనపడుతూ "కావాలి" అనే కోరిక, ఒకరు/ఒకటి అంటే ఇష్టము మరొకరు/మరొకటి అంటే అయిష్టము ఏర్పడతాయి.


అట్టి అంధకార జనితమైన పరిమితుడైన నేను-నాది అను అనుభవము - అజ్ఞానము వల్ల ఇష్ట-అఇష్టాలు, రాగద్వేషాలు, కర్తృత్వ భావము, లాభ-నష్టాలు, సుఖ-దుఃఖాలు మన దరి చేరుటకు ఆస్కారము


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కలుగుతోంది. “అన్యత్వ భావం వల్ల భయం “ కలుగుతుంది. స్వార్థము, అసూయ మొ|| వి కలుగుతాయి.

నేను అంటే దేహ-మానసాదులే అన్న పరిమిత (అ)జ్ఞానం వల్ల సత్వ, రాజసిక, తామసిక గుణాలలో ప్రవర్తించడం సహజమై మనను ఈ సృష్టి “మోహజాలంలో” “మాయలో“ చిక్కుకోనేల చేస్తోంది.

సద్గురువులో భాగమైన సృష్టి నిజ తత్వాన్ని మరచి మన అనుభవమే సత్యము - మరొక సత్యము లేదు అన్న భ్రమలో, మోహంలో ముంచెత్తి వేస్తాయి. మనకు సహజంగా అనుభవం అయ్యే, వ్యక్తం అయ్యే పరిస్థితి ఇది అన్న స్పురణకు ఈ ఆరతి వాక్యము దర్పణం పడుతోంది.

**“యోగ మాయను వదిలించుటకై శక్తి లేదయ్యా”**

నిజానికి ఇట్టి ఇంద్రియ-మనో అనుభవము సత్యము కాకున్నా, భగవంతుణ్ణి అంతటా గుర్తించి, అనుభవించలేని భ్రమ, “దైవం యొక్క యోగమాయ” లో భాగమే! అని “దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా” అని చెబుతారు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఏకమైన భగవంతుని "నేను" లో, పరిమితమైన "నేను"గా మనకు వ్యక్తం అయ్యే భగవంతుని గుర్తించలేని ఆటయే యోగమాయ. "పరిమితమైన నేను", అన్న అనుభవం అజ్ఞానం. దాని వల్ల కలిగిన మోహమును వదల గొట్టి దుఃఖ-నివృత్తి, ఆనంద-ప్రాప్తికి ఏకైక మార్గం "సద్గురు శరణాగతి" : "మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే" - భగవద్గీత వాక్యం.

అంతటికీ ఆధారముగా గల దైవాన్ని గుర్తించి పరిమిత నేనులో గల సంకల్ప-వికల్పాలను, ఆలోచనలను సర్వగతుడైన దైవానికి మాత్రమే సమర్పణ చేయుటే శరణాగతి అని "ఆలోచనలు అన్నీ అహంకారమే !", "ఆలోచనలు అక్కరలేదు సుబ్బరామయ్య !" అన్న మాష్టారి బోధామృతం లోని మాష్టారి మాటలు చెబుతాయి.

**"అజ్ఞానులైన మమ్ముల చేరి మోహింపజేసినది" అన్న గుర్తు అయినా సద్గురు సన్నిధి, స్మరణలో భాగంగా మాత్రమే కలుగుతుంది, అన్నది గుర్తించి సద్గురునికే మన బలహీన, సంకుచిత, పరిమిత పరిస్థితిని విన్నవించే ప్రార్థనే "యోగ మాయను వదిలించుటకై శక్తి లేదయ్యా" అన్న ఈ హారతి పాట.**

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అజ్ఞానము-మోహం నుండి బయటపడి, రాగద్వేషాల ఉచ్చుల నుండి, ఇష్ట-అఇష్టాల వలయం నుండి, దుఃఖము, బాధ, భయము నుండి విడివడటం "యోగ మాయను వదిలించుకోవటం". పరిమితమైన నేనుకు అది సాధ్యము కాదు! "నేను వేరు, నా నుండి వ్యక్తులు, పరిస్థితులు వేరు" అన్న అనుభవంతో వ్యవహరించు నంతవరకు అది అసాధ్యము అన్న సత్యాన్ని గుర్తించి, సర్వగతుడైన దైవమే సాకారంలో రూపుదాల్చిన సద్గురునికే విన్నవించుకోవటమే ఈ ఆరతి వాక్యము.

శ్రీ మాస్టారు "సాయి ప్రబోధామృతం", "మాస్టారు చెబుతున్నారు" అనే గ్రంధాలలో రాగద్వేషాలకు నిలయమైన మన మనసే, మనకు (వాని నుండి) ఎలా రక్షకుడు కాగలదు? అని అడిగి అది అసాధ్యము. దానికి ఒక్కటే మార్గము! అని ఒక ఉదాహరణ చెబుతారు:


ఒక రూమ్ లో మనం ఉండగా సలసలా కాగే నూనె అన్ని వైపుల నుండి, క్రింద మన పాదాల వద్దకు వస్తుంటే మనం ఎలా తప్పించుకోగలము? మన పైన ఒక దూలం గోడకు ఆధారంగా ఉంటే, అట్టి దూలాన్ని ఆధారంగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

పట్టుకొని, కాళ్లు పైకి పెట్టుకోవడం ద్వారా కొద్దిసేపట్లో నూనె చల్లారి బయటకు రాగలము.

అట్లే "నేను సృష్టి నుండి వేరు" అను పరిమిత భావమైన, (అ)జ్ఞానము మాత్రమే అనుభవముగా గల మన మనసు, మనకు "వేరు భావం అను అంధకారం, దాని వల్ల కల్గిన మొహం, ఈ యోగ మాయ నుండి" ఎలా రక్షకుడు కాగలదు?

అందుకు పారాయణ, పూజ, ధ్యానం మొ|| సౌలభ్యం తో నియమిత సద్గురు స్మరణ, సాంగత్యం, స్థితి పట్ల ఎరుక ఆధారంగా చేసుకుని, నిరంతరం స్మరణ వరకు శరణాగతి తో (అజ్ఞాన జనిత మైన) మనసును సర్వగతుడైన సద్గురునిలో లయించడమే మార్గము అని సూచిస్తారు.


"నేను వేరు అను అజ్ఞానంతో చేసే ప్రయత్నాలు దుఃఖ నివృత్తికి బదులు మరింత దుఃఖాన్ని కొనితెచ్చిపెడతాయి" అని, యోగమాయను వదలించుటకు మనోపరిమిత ప్రయత్నాలు ముడిని తీయుటకు బదులు మరిన్ని చిక్కుముడులు వేయుట లాంటిది అని చెబుతారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

“తడిసిన అగ్గిపుల్లను ఎండలో ఉంచుటే దానిని వెలిగించు మార్గము అయినట్లు”, పరిమిత మనస్సుకు లోను కాని సర్వగతుడైన సద్గురుని స్మరణ, ఎరుకతో వ్యవహరించడం, తప్ప యోగ మాయను వదిలించుటకు ఉపాయము లేదని గుర్తిస్తూ విన్నవించుకుంటున్నాము అని ఈ ఆరతి వాక్యము లో.

**“మాయ నుండి ముక్తుని చేసి దర్శనమీయుమయా”**

ఇట్టి పరిమిత అనుభవమే, భావమే ఆధారంగా గల నన్ను సర్వగతమైన దైవమే సత్యము, ఆధారము అన్న ఎరుకను కలిగించమని, అట్టి అనుభవాన్ని చవి చూపించమని, అట్టి అవగాహనను, జ్ఞానమును ఎరుకపరచి దానిని సహజం చేయమని ఈ ప్రార్థన.

“మాయ పరిమితమైన మనోదేహాదులే నేను” అన్న మన దృఢమైన అనుభవం నుండి, సద్గురు స్పర్శ, కృపతో కొద్దిగానైనా, క్షణమైనా విడివడి, తాత్కాలికంగా అయినా ముక్తిని పొందే వరకు, సద్గురు దర్శనము సాధ్యము కాదు. ఆ ఫలితమైన ఆనందము, తృప్తి-శాంతి తో కూడిన జీవనము వైపు



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

అడుగడలేము అని కూడా ఈ ఆరతి వాక్యము. ఎందరో సద్గురు భక్తుల అనుభవాలు దీనినే తెలుపుతున్నాయి.

**అట్టి ఇంద్రియ-మనో భ్రమ నుండి మనను కొద్దిగానైనా మేలుకొలిపి, సద్గురు దర్శనాన్ని, సృష్టి మన నుండి వేరుగా లేదని, సద్గురునిలో భాగమే అన్న ఎరుకను ఈ ఉదయ ఆరతి ప్రార్థన మనకు గుర్తు చేస్తోంది.**

శ్రీ మాస్టారు, సార్ వంటి మహాత్ముల అనుభవంలో ఇదే ఎంతగానో ప్రస్పుటం అవుతుంది. శ్రీ సార్, శ్రీ భరద్వాజ్ మాస్టర్ ని కలవకముందు ఉన్న జీవిత విధానము, వారికి అన్నింటి పట్ల భావన, మాస్టారి సంపర్కంతో వారి జీవనం, ఆలోచన విధానంలో మార్పు ఎంతో ప్రస్ఫుటంగా మనం "మాస్టారి భోధామృతం" లో గమనించవచ్చు.


అట్లే శ్రీ మాస్టారు శ్రీ సాయినాధుని సన్నిధిలో సమాధి స్థితి అనుభవంతో భగవంతుడు ఉన్నాడా? లేడా? అనే ప్రశ్న అప్రస్తుతం, అనే భావం నుండి సర్వగతమైన చైతన్యమే భగవంతుడు, సద్గురు రూపంలో అవతరించి మార్గ దర్శనం చేస్తూ ఉంటారు అన్న నిశ్చయమైన అనుభవం ఏర్పడుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**అట్టి సద్గురు దర్శనం వైపు మనందరినీ నిత్యజీవనంలో అనుక్షణం నడిపించమని యోగ మాయకు లోనైన అంధకారం, మోహము నుండి మేల్కొల్పమని ఆ సద్గురువుని ప్రార్థిద్దాము.**

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ - ఆది నారాయణ


నా పేరు మహేష్. మాది అనంతపురం. నేను ఎప్పుడూ స్మరణ, మననం చేసుకుంటూ ఉండేవాణ్ణి. ఈ మధ్యకాలంలో డ్యూటీ ఒత్తిడి వల్ల, మరికొన్ని కారణాల వల్ల స్మరణ కానీ, మననం కానీ చేయకుండా మనసు వికలమై అనేక రకమైన ఆలోచనలతో సమయాన్ని వృధా చేశాను. ఈ మననం కూడా చేయలేకపోతున్నాను. మనసు కుదరడం లేదు. ఈ మనసు కుదుటపడడం ఎలా? అని ఒక రెండు మూడు రోజులు ఆలోచించాను. సెప్టెంబర్ 25. 2024 వ తేదీన నాకు సద్గురు శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ గారి సమాధి మందిరంలో ప్రతిరోజు సాయంకాలం 6 గంటల 30 నిమిషాలకు జరిగే సత్సంగం గుర్తొచ్చింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

20-11-2023 సాయంకాలం 6 గంటల 30 నిమిషాలకు జరుగుతున్న సత్సంగంలో నేను పాల్గొనడం జరిగింది. ఆ రోజు శ్రీ సుబ్బరామయ్య సార్ గారి పూర్వపు విద్యార్థి శ్రీ వేణుగోపాల సార్ గారు ఈ సత్సంగాన్ని నిర్వహిస్తూ విశ్వగురుడికి 11 దుప్పట్లు సమర్పించడం ఎలా? అని చెబుతూ ఈ విషయాన్ని సుబ్బరామయ్య సార్ గారు నాకు స్వయంగా చెప్పారంటూ సత్సంగంలో వివరించారు - **సార్ గారికి ధ్యానమే కుదరలేదు. "ఎంత ప్రయత్నించినా ఏవో చేసినా మనసు మాత్రం నిలవడం లేదు. ఎలా మనసు నిలబెట్టాలి, ధ్యానం ఎలా చేయాలి అంటూ ఆలోచించగా నాలుగు హారతులకు హాజరై క్షుణ్ణంగా వింటూ మననం చేస్తూ ఉండాలని, యాంత్రికమైన పూజలు కాకుండా సజీవ పూజ చేయాలని తోచింది. ఆ విధంగా మూడు సంవత్సరాలు చేశాను. చివరకు అది కుదిరి మనసు నిలకడా అయ్యింది. అలా మూడు సంవత్సరాలు పట్టింది. అప్పుడు నాకు మనసు కుదుటపడి ధ్యానానికి కూర్చున్న వెంటనే శారీరక స్పృహ అనగా బాహ్య స్పృహ లేకుండా పోయేది" అంటూ సార్ చెప్పారని, ఇలా చేస్తే విశ్వగురుడికి 11 దుప్పట్లు సమర్పించినట్లు అవుతుంది** అంటూ వేణుగోపాల్ సార్ సత్సంగం లో చెప్పారు. నాకు అది గుర్తొచ్చి అలాగే చేయాలని ఉద్దేశంతో ఆ రోజంతా మరవకుండా హారతి పాటలు, వెంకయ్య

స్వామి వారి పాటలు, అన్నమాచార్య కీర్తనలు, శిరిడి సాయిబాబా పాటలు ఇవన్నీ మనసులోనే అనుకుంటూ సుబ్బరామయ్య సార్ ను చాలా సార్లు గుర్తు చేసుకున్నాను.


ఆ రోజు రాత్రి శ్రీ సుబ్బరామయ్య సార్ గారు నాకు కలలో కనిపించారు. వారు తెల్ల బనియన్, తెల్ల పంచ కట్టుకొని నల్లగా మెరిసిపోతూ తెల్లని జుట్టు తెల్లని గడ్డంతో బాగా నవ్వుతున్నారు. నన్ను చూసి పదేపదే ఎంతో సంతోషంతో నవ్వుతున్నారు. నా వైపు ఆనందంగా చూశారు. నేను సార్ ని చూసి తన్మయత్వం చెందాను. నన్ను మెచ్చుకున్నట్టుగా చూశారు. ఆ తర్వాత సార్ గారు పడుకొని కుడి చేయి తల కింద పెట్టుకొని పడుకున్నారు. నేను వెళ్లి సార్ పక్కన పడుకొని సార్ కుడి చేతి మీద తలపెట్టి పడుకున్నాను. వారు నన్ను ప్రేమతో తలంతా నిమిరారు. ఆ రోజు నేను చేసినది సరియైనదే అన్నట్టు సంకేతాలు చూపించారు. ఆ రోజు సుబ్బరామయ్య సార్ గారు ఎంతో సంతోషంగా ఆనందంగా, ఉత్సాహంతో కనిపించారు. తర్వాత రోజు నుండి ఉద్యోగంలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఒత్తిడి ఉన్నా మనస్సు స్థిమితంగా ఉంటోంది. స్మరణ మంచిగా జరుగుతోంది.

**బట్టు శ్రీరామకృష్ణ (చెన్నై) అనుభవం:**

నేను 2024 సెప్టెంబర్ 15వ తేదీ ఆదివారం నాడు శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధి మందిరం లో జరిగే గురుపూజ కోసం ఆ ముందు రోజు (శనివారం) ఉదయమే చెన్నై నుండి బయలుదేరి గొలగమూడి వెళదాం అనుకున్నాను. కానీ ఎందుకో తెలీకుండానే తాత్సారం చేస్తూ కాలయాపన చేస్తున్నాను. ఎంతో ఊగిసలాట తర్వాత రాత్రికి పోదాంలే అని ఊరకున్నాను. మధ్యాహ్నం 3.30pm కి నా స్నేహితుడు శేషుకృష్ణ ఫోన్ చేసి తను సాయంత్రం 4.45pm కి కదిలే హైదరాబాద్ ఎక్స్ప్రెస్ కి గొలగమూడి బయల్దేరుతున్నాను అన్నాడు. మా ఇంటి నుండి రైల్వేస్టేషన్‌కి 17 కిలోమీటర్ల దూరం. మధ్యాహ్న సమయంలో క్యాబ్ లేదా బైక్ లో మామూలుగా ఒక గంట సేపు పడుతుంది, అది కూడా ట్రాఫిక్ ఒక మోస్తరుగా ఉంటే. కనుక, నేనెలాగూ ఆ ట్రైన్ అందుకోవడం కష్టం కాబట్టి శేషుని నాకోసం వెయిట్ చేయకుండా వెళ్లిపొమ్మని చెప్పాను.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తస్వామి


కానీ మనసులో ఆ ట్రైన్ కే వెళ్దాం అని అనిపిస్తోంది. ఆ అలజడి తట్టుకోలేక శ్రీ సార్‌కి మనసులో ఒకమాట చెప్పుకున్నాను. నేను మీ ఫోటో ఉన్న గడియారం వైపు చూస్తాను. నన్ను ఈ 4.45pm ట్రైన్ కి వెళ్ళమని మీ ఆదేశం కనుక అయితే నేను గడియారం చూసే సమయానికి సెకండ్ల ముల్లు మీ పాదాల దగ్గర ఉండాలి అని చెప్పుకున్నాను. అలాగే చూస్తే ఆశ్చర్యంగా సెకండ్ల ముల్లు శ్రీసార్ పాదాల దగ్గర తిరుగుతోంది. అప్పటికి సమయం 4pm అయింది. అంటే గట్టిగా 45 నిమిషాలు కూడా లేదు. ఏది ఏమైనా శ్రీసార్ ఆదేశం అయింది కనుక గబగబా బ్యాగ్‌లో ఒక జత బట్టలు వేసుకొని Rapido app లో బైక్ బుక్ చేసుకొని బయలుదేరాను. ఆ బైక్ నడిపే భాయ్ నా పరిస్థితి విని వాయువేగంతో బైక్ నడిపి నన్ను సరిగ్గా ఒక్క నిమిషం ఉందనగా స్టేషన్ ముందు దింపాడు. గబగబా లోపలికి వెళ్ళి అప్పుడే జస్ట్ బయలుదేరుతున్న రన్నింగ్ ట్రైన్ ఎక్కేశాను. కనుక, ఇతర ఆలోచనలు లేకుండా విశ్వాసంతో గురువు మాట నమ్మి ఆచరిస్తే అసాధ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అనుకున్నవి కూడా సుసాధ్యం అవుతాయి అని నిత్యసత్యుడు అయిన మన శ్రీసార్ మళ్ళీ ఇంకోసారి నిరూపించారు.


అక్కడ గొలగమూడిలో కూడా ఆదివారం నాడు జరిగిన గురుపూజ లో ఎంతో ఆనందంగా పాల్గొని సాయంత్రం తిరుపతి వెళుతున్న గురు బంధువు గొర్తి సాయి కారు లో శేషుకృష్ణ, జగదీష్ గార్ల తో కలిసి బయలుదేరి, దారిలో వెంకటాచలం అవధూత గారిని, శ్రీకాళహస్తిలో సద్గురు సుబ్రహ్మణ్యం గారిని దర్శించుకొని ఆనందంగా చెన్నై చేరుకున్నాము. మాకు శ్రీకాళహస్తిలో Ola outstation క్యాబ్ దొరకడం ఇంకో చిత్రమైన ఉభయతారకమైన లీల. ఉభయతారకం ఎందుకంటే ఆ క్యాబ్ డ్రైవర్ అంతకు మూడు రోజులు క్రితం చెన్నై నుండి తిరుపతికి బాడుగ వచ్చి, తిరిగి వెళ్లే బాడుగ దొరకక, తెలుగు భాష తెలియక అవస్థలు పడుతున్నాడంట. కడవుల్ (దేవుడు) అతని ప్రార్ధన విని మా బాడుగ చూపాడని అతడు ఆనందిస్తే, ఆ మారుమూల ప్రాంతంలో అనాయాసంగా క్యాబ్ దొరికినందుకు మేము ఆనందించాము. ఈ కథలో ఆ డ్రైవర్ తో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సహా మేము ముగ్గురమూ మా మా ఇళ్లకు చేరడమే కాకుండా సద్గురు సుబ్రహ్మణ్యం గారి ప్రసాదం భోజనం చేయగల్గడం ఇంకా ఆనందం. ఇవన్నీ చూస్తే 'శ్రీ సాయి లీలామృతం'లో అన్ని ఏర్పాట్లు జరుగుతాయి వెళ్ళు అని శ్రీసాయి ఇచ్చిన అభయం గుర్తుకు వస్తోంది.

**సద్గురు చరణం... శరణం!!**

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

10-July -2005

- ఆత్మీయులుగా అవ్వాలంటే కఠోర నియమపాలన కావాలి. కఠోర నియమపాలన ఉంటేనే ఆత్మీయులుగా అయ్యేది.
- కఠోర నియమపాలన: సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ సాధించడం.
- మొదట రెండు నిమిషాలు, ఐదు నిమిషాలు మనసులో ఏ ఆలోచన లేకుండా నామస్మరణ చేస్తూ ఉండి గ్రాడ్యువల్గా టైం ని పెంచుతుండాలి. చీముడు చీదినట్లు నామస్మరణ చేయకూడదు.
- అంతయు మన మంచికే !



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

16 జూలై 2005


- యాంత్రికము లాంఛన ప్రాయము కాని పూజ చేయాలి. ఆయనకు ప్రతిదీ మొరపెట్టుకోవాలి.
- ప్రతి ఒక్క లీలా విశ్లేషించి అర్థం చేసుకోవాలి. అది ఎలా జరిగింది? అలానే ఎందుకు జరగాలి ఇవన్నీ ప్రశ్నించుకుంటుండాలి. మాధవదాస్ చరిత్రలో "ఋణానుబంధాలు తీరనిదే ఆత్మజ్ఞానం కోసం ప్రయత్నం చేయరాదు" అన్న మాస్టారు మాట ప్రస్ఫుటంగా కనబడుతుంది.
- స్వామి చెప్పిన మాట ఆచరణలో పెట్టడానికి determined గా మనం ఒక అడుగు వేస్తే ఆయన పది అడుగులు మనం వైపు వేస్తాడు. మన ప్రయత్నం తప్పనిసరిగా చేస్తూ స్వామిని రోజు రోసిరెడ్డి తాత వలె ప్రార్థన చేయాలి.
- మన యొక్క సిన్సియర్ efforts మరియు మనసులోని బాధ సాయిబాబాకు తెలుసు.
- స్వామి చెప్పిన పని చేస్తూ ఉంటే బలహీనతలన్నీ ఆయన తీసేస్తారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

- పని ఎగ్గొట్టాలి అనిపించింది అని నేను చెప్తే "అది తప్పు, అలా చేయకూడదు. ఇప్పుడు ధర్మంగా ఉంటే జీవితమంతా హాయిగా ఉంటుంది" అని చెప్పారు.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

21-05-2002న:గురుస్మరణ, కఠోరనియమపాలన, సద్గురు కృప

గొలగమూడి, 21-05-2002

డియర్ సర్,


నీ లెటర్ చేరింది. నీ జీవితం నీవనుకున్నట్లు చాలా తేలికగాను నీచంగాను లేదు. ప్రతి ఒక్కరికి తన తప్పు తెలుసుకోకుండా మూర్ఖంగా జీవించడమంటేనే చీకటి బ్రతుకు. **నీ తప్పు తెలుసుకున్నావంటే లైట్ వేశావని అర్థం. ఇక ఇల్లు సర్దుకోవడమే కావలసింది.** ఇల్లు **సర్దుకోవడానికి గట్టి పట్టుదల కావాలి. ఇది రావాలంటే గురుస్మరణే అవసరము. గురుస్మరణమంటే అందరు మహనీయుల రూపాలలో వున్న విశ్వగురుని దివ్య లీలలు స్మరించడమే**. మన మనస్సు చాలా ఎక్కువ voltage గల యంత్రం వంటిది. దాన్ని నియంత్రణతో ఉపయోగించకుంటే చాలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నష్టపోతాము. ఒకసారి నష్టపడ్డాక ఇక తిరిగి ఆ నష్టాన్ని భర్తీ చేయలేము. గనుక నియమపాలన చాలా అవసరం.

**నియమపాలన కాదు, కఠోర నియమపాలన. అప్పుడే మనం సద్గురు కృప పొందగలము**. మీరు చెప్పిన పులి విస్తరాకులు ప్రపంచం నిండా ఎక్కడబడితే అక్కడే కావలసినన్ని ఉన్నాయి. అసలు అలాంటి వ్యక్తులతో స్నేహమే పనికిరాదు. మనలను చెడగొట్టిన స్నేహమే పనికి రాదు. మనలను బాగుపరచినా, చెడ గొట్టినా స్నేహితులే కారణం. గనుక ఈ సత్యాన్ని బాగా మననం చేసి పది రూపాయలు పోయినా మంచి స్నేహం చేయి. పది రూపాయలు పోయినా ఫరవాలేదు చెడు స్నేహం వదిలేసేయ్.


ప్రతినిత్యం సరైన టైం లో నిద్రపోవడం, సరైన టైములో నిద్రలేచి నిత్యకృత్యాలు తీర్చుకోవటం చాలా ముఖ్యము. స్నేహితులంతా చెడిపోయిన వానిని చూచి నవ్వుతారు. అంతేగాని ఏ సహాయము చేయలేరు. కానీ సద్గురువొక్కరే మనలను అన్ని వేళలా రక్షించి కాపాడతారు. నీకు సద్గురు కృప ఉంది గనుకనే U.S కు వెళ్లే యోగం పట్టింది. **మన నియమ పాలనలో ఏ లోపం వచ్చినా సద్గురుని కృప అంతమేరకు పోగొట్టుకుంటామని**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**ఎందరి అనుభవాలో తెలుపుతున్నాయి.** ఈ విషయంలో నీవు చాలా జాగ్రత్తగా ఉండు. **ధర్మం ధర్మం ధర్మం ఇది మాత్రమే సద్గురుని మెప్పిస్తుంది. ధర్మం తప్పినాక మెయిన్** లైన్ **తో electrical contact పోయిందన్నమాట. అది పోతే మనమెందుకూ పనికిరాము.**

భట్ గారి విషయం మనసులోకి రానివ్వడమే దోషం. వారు నీతో మాట్లాడతారని ఎందుకు ఊహిస్తున్నావు. **మాట్లాడితే కూడా ధర్మం ప్రకారం ఉండాలి. కానీ అనవసరమైన ఆపేక్షలు పెంచుకోవడం అధర్మం.** ఈ వివాహానికి పెద్దల అనుమతిగాని సద్గురుని ఆదేశం కానీ లేవు గనుక బాగా దూరం వుండు. సద్గురుడు ఆదేశిస్తే ఆయననే జరిపించమని చెప్పి నిర్భయంగా ఉండు. నీవు వారితో నోరు జారి ఎక్కువగా మాట్లాడవద్దు. **Control your spirits. ఇది ముఖ్యం. శ్రీ స్వామి వారికి నీ బాధలు విన్నవించుకో. నీ లెటర్ శ్రీ స్వామి వారి సమాధి మీద ఉంచాను. అన్నీ వారే చూచుకుంటారు. Be brave and devoted to sadguru.**

Yours lovingly,

పెసల సుబ్బరామయ్య


*********** సద్గురు దేవా శరణం శరణం ************


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## 25-11-2003 న Sampath కి :  నియమ పాలన కు - శరణాగతి

ఓం

గొలగమూడి, 25-11-2003

Dear Sampath!

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ మీ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. ఒక్కరోజు నియమం తప్పిందని ఏమీ బాధపడవద్దు. అలా తప్పినట్టు చేసింది - ఆ పరమాత్మే గదా! నేను చేస్తాను అనే భావం మన అహంభావం సూచిస్తుంది. నా చేత నీవే చేయించు ప్రభూ అనే శరణాగతి రావాలని శ్రీ స్వామి వారు ఇలా చేశారు. **ఇదే కాదు ఏదైనా తమరు చేయిస్తేనే చేయగలను. ఓ సర్వ ప్రేరణాధికారివైన ఓ తండ్రీ! నీకు ప్రీతికరమైన పనులు చేసేటట్లు నన్ను ప్రేరేపించు. నాలోని ఈ అహంకారాన్ని సమూలంగా నాశనం చేయమని ప్రార్థించమని ఈ సన్నివేశం ద్వారా నీకు శ్రీ స్వామి వారు బోధిస్తున్నారు. అలా చేసి స్వామి వారి కృప పొందవలసినది.**

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో, పెసల సుబ్బరామయ్య

**---------- సద్గురు దేవా శరణం శరణం ----------**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## 22-09-1994 న దారా విశ్వేశ్వరరావు గారికి : పుణ్య కర్మలను ఆచరించడం - సద్గురువుకు శరణాగతి

గొలగమూడి

22-09-1994

పూజ్య గురుబంధు శ్రీ దారా విశ్వేశ్వరరావు గారికి సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. మీరు వ్రాసి పంపిన లెటరులో నన్నేమి అడుగుచున్నారో వ్రాయలేదు. దర్గాస్వామి వారి దగ్గర మీ అనుభవాలు బాగున్నాయి.


పారాయణానంతరం ఆ గ్రంథములో చదివినది గుర్తుండడం లేదని వ్రాసినారు. మాకు కూడా చక్కగా అంతా గుర్తుండి అన్ని విషయాలు హృదయగతం కావు. నీవు గుర్తులేవేమిటి అని బాధపడవద్దు. గుర్తు రాకపోయినా నష్టం లేదు. మనకు అవసరమైతే సద్గురుడే గుర్తునిస్తారు. మానవుడు అనేక జన్మల అనంతరం ప్రస్తుత పరిస్థితిలో ఉన్నాడు. మన పాపాల కంటే పుణ్యఫలం ఎక్కువగా ఉండేటట్లు చూచుకోవడమే మన విధి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అందుకే పూజ, జపము, ధ్యానము, పారాయణ, సత్సంగం పెట్టారు పెద్దలు. ఒకరికి అన్నీ అవసరము. నిత్యం కాకున్నా ఎప్పుడైనా అవసరం రావచ్చు. మనసుకు వేటి మీద చేయాలని తీవ్రంగా ప్రీతి ఉంటే వాటిని చేస్తూ, గతంలో చెప్పబడ్డ వాటిని ఆచరిస్తుంటే భగవంతుని కృప కలుగగలదు. కనుక నిత్యం పూజ, జపం, ధ్యానం, పారాయణ, మననము, నిధి, ధ్యాసలను చేస్తుండాలి. లోకం పోకడ, లోకంతో పని ఉండకుండా నడుచుకుంటూ చూచుకుంటుండాలి. అల్లామాలిక్ అనే పదాన్ని కృషీవలుడన్నారు శ్రీ స్వామివారు. లడ్డు, పొట్ట, మలము ఈ మూడింటిలో పనికిరానిదేదీ లేదు. అట్లే ఈ లోకంలో కూడా అంతా భగవత్ దర్శితాలుగా, అన్నింటిలో భగవంతుడుంటాడని విశ్వసించి దేనినీ అసహ్యించుకోకుండా, దేనినీ ద్వేషించకుండా సాగిపోవాలని భావము. మాస్టర్ గారు చెప్పేవారు… ఒకడు చాలా దారుణంగా, క్రూరంగా ఉన్నాడనుకోండి. అలాంటి వ్యక్తిని సృష్టించినదెవరు? భగవంతుడే గదా. వారి పూర్వకర్మలు వలన వాడలాంటి జన్మనెత్తాడనుకుంటే - అలా ఇంకా మొట్ట మొదట - ఆదిలో అన్యాయం

భగవంతునిదే గదా. భగవంతుని తప్పుపట్టేంత వాళ్ళమా మనము. కనుక **సర్వానికీ భగవంతుడే యజమాని అనే భావంతో నడుచుకోవడం ముఖ్యం.** పారాయణ, పూజ, మననము, నిధి ధ్యాసనము చేస్తుంటే క్రమంగా మనం కూడా భగవంతునికి ఇష్టమైన వాళ్ళంగా మారి, చెట్టునే పండిన పండ్ల వలె మధురవంతమౌతాము. అన్నదానాల మీదకంటే, అవసరమైన అనాథలకు సహాయం చేయాలనే భావం మీదకు మీ మనసు పోనివ్వండి. అన్నదానాలు మాష్టారు అంగీకరించరు. నిజానికి బాగా విడమరచి చూస్తే అందులో ఏమీలేదు. అవసరానికి ఆదుకోవడమే గొప్ప.


**సద్గురుని విశ్వసించి (పూర్ణంగా) పారాయణ, పూజ, మననము, నామజపము daily ఒక కార్యక్రమం పెట్టుకొని టైంటేబుల్ లాగా, మన కాలము, మనస్సు భగవంతుని కివ్వడం అలవాటు చేసుకుంటే మంచిది. మనకు తీరిక సమయం భగవంతునికి ఇవ్వడం సరైన పద్ధతి కాదు. మనకిష్టమైన వీలుండే సమయమే భగవంతుని సేవకని నిర్ణయించుకుంటే, ఆ సమయం తప్పనిసరిగా భగవంతుని సేవకు వినియోగిస్తే సర్వం వారే సమకూర్చగలరు. విశ్వాసం ప్రధానము.** ఆశపడడం సహజం, ఆశించే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

దాన్ని సాధించేందుకు కృషి చేయడంలో మన శక్తి సామర్థ్యాలు చూపించాలి. అప్పుడే భగవంతుని కృప కలుగుతుంది.

నమస్కారములతో

పె. సుబ్బరామయ్య

శ్రీ కారి రామస్వామి వారి బండి విషయములో చాలా గొప్ప విశేషం ఉంది. అంతా ముందే నిర్ణయించబడి ఉంటుందని అది (ఆ నిర్ణయం) సద్గురువుకు తెలిసి ఉంటుందని ఆ సన్నివేశం తెలుపుతుంది. వీరెన్ని గంటలకు ఆ గ్రామం చేరేది, ఆ సమయంలో ఆ బండి ఏ చెట్టు క్రింద నిలుపబడి యుండేది, దానిపైన ఎవరెవరు ఉందురు? ఆ బండి ఎంత ధరకు ఇస్తారు, అన్నీ ముందు నిర్ణయానుసారమే జరుగుతాయి. ఆ నిర్ణయాలు సద్గురునికి తెలిసి ఉంటాయి. ఆ వ్యక్తుల పేర్లు కూడా శ్రీ స్వామి వారు చెప్పగలరు. ఏ ఏ కరెన్సీ నోట్లు బండి వెలగా చెల్లిస్తారో, వాటి నెంబర్లు కూడా చెప్పగలరు. అయితే అడిగే వారే లేరు.


శ్రీరామయ్య ఇల్లు ఇక ముందు 15 సంవత్సరములకు ఫలానా వ్యక్తి కొంటాడని, ఆ వ్యక్తి పేరు కూడా చెప్పారు కదా. అందుచేత మనం శ్రీ సద్గురువుకు శరణాగతి చేసి నిశ్చలంగా నిర్మలంగా ఉండటం నేర్చుకోవాలి. నీ మనస్సు వారి పాదరవిందముల కడ నిల్పడం నేర్చుకో. సద్గురువు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కావాలంటే మన మంచికొరకు ఆ సన్నివేశం జరుగకుండా చేయగలరు, లేక మరొకరకంగా జరిగేటట్లు చేయగలరు. వారి ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. **గనుక అల్లామాలిక్ ఒక్కటే మనం చేయదగ్గ పని. మనము నిశ్చలంగా నిర్భయంగా సత్యం, ధర్మం అంటి పెట్టుకొని ఉండవలెనని ఈ సన్నివేశం బోధిస్తుంది.**

లక్ష్మక్క గారిచేత అవధూత బోధామృతం కూడా చదివి మీ సత్సంగ సభ్యులందరూ వింటే మంచిదని నా అభిప్రాయము.

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**

## 01-07-1998 న U. రవి కుమార్ గారి ప్రశ్నలకు శ్రీ సార్ సమాధానాలు - సంస్కారాలు - సద్గురు కృప

గొలగమూడి, 01-07-1998

చిరంజీవి U. రవి కుమార్ గారికి శ్రీ సాయీశుని ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం.

1. ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ గారు కూడా వారు వ్రాసిన మొదటి జాబులో నాకు వారు నమస్కరిస్తున్నట్లే వ్రాశారు. వెంటనే నేను కూడా నీవు వ్రాసినట్లే వ్రాశాను. పెద్ద-చిన్న వయస్సును బట్టి. మనం మన (పద్ధతి) అలవాటు ప్రకారం నడుచుకుంటాము. **కానీ నిజానికి అంతటా, అన్నింటిలోనూ నిండి, నిబిడీకృతమై - అంతా అన్నీ తానే అయిన పరమాత్మ**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**ఒక్కటే ఉంది.** ఇక ఎవరు ఎవరికి నమస్కరిస్తారో, దేహపరిమితులమన్న భ్రాంతి వీడే వరకూ ఈ నమస్కారములు, ఆశీస్సులు తప్పవు. ఇక మీదట నీ ఇష్టమే కానిస్తాను.

2. నాకు తెలిసిన మాష్టారు అనే గ్రంథం నాచేత వ్రాయించిన శ్రీ మాష్టారికి అందరమూ కృతజ్ఞతలు తెలుపుతూ అలా ఆచరించినప్పుడు భగవంతుని కృప లభిస్తుంది. సంఖ్యాపరమైన పారాయణల వల్ల ఎంత లభిస్తుంది? డాక్టరు గారి చీటీ వాలే వల్లె వేయవద్దు, ఆ మందులు తిని పథ్యముంటే జబ్బు తగ్గుతుంది అంటారు శ్రీ మాష్టారు.

3. నీవు అభాగ్యుడవని ఎందుకు అనుకుంటావు. అలా అనుకోవడం తప్పట. **నీవు చిత్ ఘనం, సద్ ఘనం, ఆనంద ఘనమైన పరబ్రహ్మ స్వరూపుడవు.** గనుకనే ఇన్ని గ్రంధాలు చదివే భాగ్యం గల్గి, దమ్మపేట లో ఉండి అక్కగారి సత్సంగం వినగలిగే భాగ్యవంతుడివి. సదా గుర్తుంచుకొని సాధన సాగించడమే మన ధ్యేయం. **ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలి పోతావు అని మనం నిరంతరం గుర్తించుకోవాలట. మాయ తనకై తానే ఎవ్వరినీ తనను అతిక్రమించ నీయదట. మన ప్రయత్నం ముఖ్యమంటారు.**

ఆశీస్సులతో,

పె. సుబ్బరామయ్య


**-------- సద్గురు దేవా శరణం శరణం --------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**